దారిద్ర్యం అండతో చీకటి యింటిని కబళించే ప్రయత్నంలో వుంది. అంతవరకూ చీకటిని గది మూలకు నెట్టి వుంచిన కిరోసిన్ బుడ్డీ ఎగశ్వాసతో ఉక్కిరి బిక్కిరవుతోంది - ఆస్మారోగిలా.

బూర్జ

నరసింహశాస్త్రి

ఆ డాట్ హౌస్ తప్పతాగి ఒళ్లు మరచి పడున్న తాగుబోతులా నిశ్శబ్దంగా వుంది. ప్రతి రోజూ ఆసరికి ఆయింట్లోంచీ అరుపులూ, కేకలూ, ఏడుపులూ-మొరలూ వినవస్తుంటాయి. ఏ చప్పుడూ లేని రోజులు నెలాఖరు రోజులే అని చుట్టు పక్కల వాళ్లు యిట్టే పసిగట్టేస్తారు.

ఆ యింటి యజమాని రత్తయ్య. రత్తయ్యకు బంగారం లాంటి రైల్వే ఉద్యోగంతో పాటూ, వెండి లాంటి మనసు గల భార్య, రత్నాల్లాంటి మర్యాదకు తలొగ్గే బిడ్డలూ వున్నారు. అన్నీ సవ్యంగా వున్న రత్తయ్య మహారాజులా బతకాలే, కానీ అతను అలవర్చుకున్న ఒకే ఒక్క వ్యసనం, అతని జీవితాన్ని చిందర వందర చేసేసింది. ఆర్థికంగానూ, శారీరకంగానూ, దిగజార్చేసింది. గొప్పింటి పిల్ల, భర్తను కొంగును ముడేసుకొని కన్నవారికి కాకుండా చేసేసినట్టే, రత్తయ్యనా వ్యసనం కుటుంబ సభ్యుల అభిమానానికి దూరం చేసేసింది.

డ్యూటీ నుండి మంచి మత్తులో తుళ్లుతూ, పేలుతూ, ఇంటికి చేరుతాడు రత్తయ్య. అలా ఇల్లు చేరిన రత్తయ్య ఏదో వంకతో భార్యను చిదగ్గొట్టాకగానీ, పిల్లల చెవ్వులు ఎత్తి పెట్టాకగానీ ఊరుకోడు. ఏదో వంకతో ఇంట్లో గందరగోళం సృష్టించి తినాలంటే నాలుగు మెతుకులు తిని, లేకపోతే మాని, లలానే కుక్కి మందంలో పాత సినిమా పాట అందుకొని, కూరుకుపోతాడు. ఆ మత్తు పూర్తిగా దిగక మునుపే తెల్లవారడంతో డ్యూటీకి పోతాడు, మందు పడకపోతే మధ్యాహ్నం ఇంటికి వస్తాడు లేకపోతే రాడు. రత్తయ్య దిన చర్య యించుమించు యిలానే వుంటుంది-నెలాఖరు రోజుల్లో తప్ప.

రత్తయ్య జీతంలో ఎక్కువ శాతం సారా కొట్ల యజమాన్ల జేబుల్లోకీ, వడ్డీ వ్యాపారుల తిజోరీల్లోకీ చేరిపోతుంటుంది. జీతాల్నాడు వారం రోజుల గ్రాసం వేయించుకుందుకు ఆ యింట్లో వాళ్లు స్వాతంత్ర్యం కోసం కాంగ్రెసు వారు కష్టపడినంతగా కష్టపడాలి.

పొయ్యి దగ్గర రత్తయ్య భార్య, అతికష్టం మీద నాలెదు గడపలు ఎక్కి దిగి, అప్పు పుట్టించుకొనొచ్చిన, పావు బియ్యం ఉడకేసే ప్రయత్నంలో కళ్ళుపాడు చేసుకొంటోంది. బుడ్డీ ఆరిపోవడం గమనించి "పెద్దోడా...సాయిబు...కొట్టుకెళ్లి పావల కిరసనూనె అరువో యించుకు....రారా," అని కేకేసింది రాములమ్మ.

పీదరుగు మీద కూర్చొన్న పదిహేనేళ్ళ పెద్దోడు "అరువా?.....నే నెళ్లను" చిరాగ్గా జవాబిచ్చేడు. వాళ్ళు ఆసరికే ఆ కొట్టు వాడికి బాగా బకాయిపడున్నారు. అది తీర్చక అరువడిగితే కసిరేస్తాడేమోనన్న భయమే వాడిచేత ఆ జవాబు చెప్పించింది.

పెద్దోడ్ని తిట్టుకుంటూ, ఏడేళ్ల చిన్నోడికా పని అప్పగించింది రాములమ్మ. చిన్నోడిలా సీసాతో గడప దాటేడో లేదో "అమ్మా! రామ్మూర్తి మామొస్తున్నాడే...." గొంతు చించుకున్నాడు పెద్దోడు.

చీకటీ, పొగా, పోటీపడి ఇంటిని

చుట్టబెట్టుకు పోతున్నాయి. "రామ్మూర్తి మామా?... .స్టూల్ తీసుకెళ్లి వీధిలో వెయ్యి.....నేనొస్తున్నా" పొయ్యిలోకి ఊదుతూ అరించింది.

రామ్మూర్తి గడపలో అడుగుపెట్టే సరికే స్టూల్ తెచ్చి ముంగట చెట్టు క్రింద వేసి "కూర్చో మామా....ఈ మధ్య బొత్తిగా కనపడ్డం మానేశావు" పలకరింపుగా ప్రశ్నేశాడు.

"తీరిక లేదురా?...అమ్మేది?"రామ్మూర్తి జవాబు చెప్తూ ఒద్దికగా స్టూల్ మీద కూర్చొన్నాడు. పెద్దోడు మరో కేక వేసిన తరువాత రాములమ్మ కళ్లొత్తుకుంటూ బైటకొచ్చింది. వస్తూనే కొడుకేసిన ప్రశ్నే నిష్ఠూరం జోడించి వేసింది. జవాబు మాత్రం ఇది వరకటిలానే యిచ్చేడు రామ్మూర్తి.

రామ్మూర్తి రత్తయ్య దృష్టిలో తప్ప మిగిలిన ఆ యింటి సభ్యుల అందరి దృష్టిలో ఆపద్బాంధవుడు. ప్రతీ నెలా అడిగినంత సొమ్ము చేబదులు క్రింద యిచ్చి సహాయపడ్తుంటాడు. కానీ, ఆ సొమ్ములో రత్తయ్యకు వేలు పెట్టనియ్యడు. అందుకే రామ్మూర్తంటే రత్తయ్యకు తగని కోపం.

గడప మీద తాను కూర్చొంటూ, "బాబూ ఈ మధ్య బోనస్ ఇస్తారంటగా...ఆ మనిషి నడిగితే ఇస్తుమన్నాడే తప్ప....చెప్పలేదు. నీ దగ్గరికే కుర్రోడ్ని పంపుదామనుకుంటున్నా....యింతలో మీరే వచ్చినారు" అంది రాములమ్మ.

"ఆ విషయం చెప్పాలనే నేను పని గట్టుకు వచ్చేను. రత్తయ్యకు జీతం, బోనస్ రెండూ ఒకే రోజు దొరుకుతాయి. అది గాక...."

అంతలోనే వచ్చిన సీతాలు రామ్మూర్తి మాటకి అడ్డం పడింది. "ఏం, మావా ఈ మధ్య బొత్తిగా రావడం మానేసావు" అంది. ఆ మాటతో 'రోజూ నీ గురించే ఎదురు చూస్తున్నాను' అన్న భావం వుంది. అది పసిగట్టేశాడు రామ్మూర్తి. రామ్మూర్తి నెల క్రిందట 'మీ అత్తనడిగి పాత చీర తెచ్చిస్తానే' అని సీతాలుకు మాటిచ్చి వున్నాడు. "వీలుకుదరడం లేదే...రెపొచ్చినప్పుడు నీకు తెచ్చిస్తానన్న చీర తప్పక తెస్తా.... వెళ్లేటప్పుడు మరోసారి జ్ఞాపకం చెయ్యి..." నొచ్చుకుంటూ అన్నాడు రామ్మూర్తి.

రత్తయ్య కుటుంబం వుంటున్నది మధుసూదనరావుగారి 'ఔట్ హౌస్'లో. వారింట సీతాలు పనిచేస్తుంది. ఆ కష్టానికి జీతం లేదు. వారుంటున్న ఇంటికి అద్దెలేదు. దానికిది చెల్లు. పదహారేళ్లకే చీర కట్టిన సీతాలు వారింటి నుండే పని ముగించుకొచ్చింది.

రాములమ్మ కూతురు మీద కసురుకుంది. "చెప్పు బాబూ చెప్పు....మధ్యలో ఆపేశావేంటి.." అంది రామ్మూర్తి వైపు చూస్తూ.

"నీకాయన చెప్పండడు...నాకూ మొన్నే తెల్సింది....రత్తయ్య 'పి.యఫ్. లోన్' పెట్టాడట. మంజూరయి పోయిందట కూడా.... జీతం...బోనస్....లోను....అన్నీ ఒకేరోజు దొరకొచ్చు."

చిన్నోడు కిరోసిన్ పోసి వెలిగించిన బుడ్డీ గుప్పున వెలిగింది....

రాములమ్మ, చిన్నోడు, పెద్దోడు, సీతాలు అందరి ముఖాల్లోనూ ఆశ రెపరెపలాడింది. అందరూ నిటారయ్యారు. యింకేం చెప్పనున్నాడోనని అందరూ చెవులప్పగించేరు.

"ఎంత దొరుకుతుందేటి?" ఆతృతగా ప్రశ్నించింది రాములమ్మ.

"ఐదువేలు పైనే...."

"ఎంత దొరికితేటి ఆ తాగుబోతు సచ్చినోడు మా కంటపడనిస్తేగా, నువ్వే కాస్త పుణ్యంకట్టుకొని మమ్మల్ని ఆదుకుంటేగానీ, ఆ డబ్బులో కొంతయినా ఇంటికి చేరదు బాబూ.....ను...నువ్వే దిక్కు" అని ప్రాధేయపడింది రాములమ్మ.

పిల్లలు కూడా ప్రాధేయపడ్డారు. పండుగ రోజు నీ పేరు చెప్పుకొని 'పప్పన్నం' తింటామన్నారు. రామ్మూర్తి కరిగిపోయేడు. 'అలాగే' నని మాటిచ్చేడు. పదిహేను వందలు ఇంటికి తెచ్చే ప్రయత్నం చేస్తానని చెప్పి కదిలాడు.

రామ్మూర్తి వెళ్లిపోయిన ఎంతో సేపు దాకా ఆ ఇంటి సభ్యులు కదల్లేదు. కోరికల రెక్కలుకట్టుకొని విహరించే విహంగాలయ్యారు.

ఈసారి దసరా ఘనంగా జరుపుకోవాలి....పిల్లలకు ఒకొక్క జత చొప్పున తీసినా, ఆయనకు మాత్రం రెండు జతలు తియ్యాలి. ఆ మనిషికి తాగుడు మీద తప్ప మరోదాని మీద ధ్యాసుండదు....పండుగ మూడ్రోజులూ ఏదైనా తీపి చేసుకోవాలి. చిన్నోడికి కజ్జికాయలంటే ప్రాణం. అవి ఎలా అయినా ఈసారి చేసి తీరాలి. ఇటువంటి ఆలోచనలతో రాములమ్మ సతమతమవుతుంటే, పెద్దోడి ఆలోచనలు యింకోదార్ని పట్టుకున్నాయి. 'ఎప్పుడూ సెకెండ్ హాండ్ డ్రస్సులే...అదీ పేంటోసారీ, షర్టోసారీ. ఈసారి డ్రస్ తీసి కుట్టుకియ్యాలి. మార్కెట్లో అయితే కుట్టు ఛార్జీలు ఎక్కువ. మన సత్యంగాడికిస్తే తక్కువకి కుట్టిపెడ్తాడు.'

'పట్టుమని పదహారేళ్లు నిండలేదు. అప్పుడే ముసలమ్మలా పాత చీరలా?...ఛీ....ఛీ.. పాడు జీవితం, ఈసారి పంజాబీ డ్రస్ తీయించుకొని తీరాలి' అని తవలోతాను సీతాలు చర్చించుకుంటే...ఏడేళ్ల చిన్నోడు 'ఈసారైనా పుస్తకాలు కొనిపించి, స్కూల్ డ్రస్ తీయించుకొని....ఫీజ్ కట్టించి స్కూల్లో భర్తీ అవ్వాలి' అన్న ఊహల్లో తేలుతున్నాడు.

*** *** *** ****

వెలుగులో వారి ముఖాలు చూసే ధైర్యం లేక కాబోలు, మర్నాడు అదే సమయాని కొచ్చాడు రామ్మూర్తి. ఆశ నిండిన చూపులతో ఆ సరికే ఆ యింటి సభ్యులు రామ్మూర్తి రాకకోసం స్టూల్ వేసి గడప మీదే ఎదురుచూస్తూ దర్శనమిచ్చారు.

రామ్మూర్తి-ఉలుకూ, పలుకూ లేకుండా వచ్చి స్టూల్ మీద కూలబడి పోయాడు వారి

సంతానవతి సవాల్!

ఒకళ్లిద్దరు పిల్లల్తోనే ఫుల్‌స్టాప్ పెడుతున్న ఈ రోజుల్లో నాకు పిల్లలు పుట్టే అవకాశం వున్నంత మటుకు నేను కంటూనే వుంటాననే వాళ్ళున్నారంటే ఆశ్చర్యంగా వుంటుంది కదూ! ఆశ్చర్య మేమిటి? ఇజ్రాయిల్‌లో యిది వాస్తవంగానే జరిగిందట. 41 సంవత్సరాల వయసు వచ్చేప్పటికే 15 మంది బిడ్డల్ని కన్న మల్కా అమర్ అనే ఆమె తన భర్త మరణించటంతో మధ్య వయస్కుడైన మరొకతన్ని పెళ్లి చేసుకొని మరో ఇద్దర్ని కన్నది. మొత్తం 17 మందికి జన్మనిచ్చిన ఈ మహా యిల్లాల్ని కుటుంబనియంత్రణ చేయించుకోమని నగరపాలక సంస్థ వేడుకుందట. కాని ఆమె ససేమిరా అన్నదట. ఆమెను కనకుండా ఆదేశించాలని కోర్టుకువెళ్లారట. కాని అది కూడా సాగకపోయేసరికి మత గురువును ఆశ్రయించారట. ఎవరెన్ని చెప్పినా వినేదిలేదు నాకు పిల్లలు పుట్టే అవకాశం వున్నంతవరకూ నేను కంటూనే వుంటాను. ఎవరు అడ్డు వస్తారో చూస్తాను అంటూ సవాల్ విసురుతోందట. నారు పోసినవాడు నీరు పోయడా అనేమో ఈమె ధీమా!ఇదెక్కడి ఓపికండీ బాబూ!

వినోద్‌ఫ్లాప్స్ రహస్యం

డబ్బుకోసమే సినిమాలలో నటిస్తూ మేము దానికోసంకాదు పేరు ప్రతిష్టల కోసం అంటూంటారు చాలామంది నటీ నటులు. కాని వినోద్‌ఖన్నా మాత్రం నేను డబ్బుకోసమే యాక్టింగ్ చేస్తు న్నానని బహిరంగంగా ఒప్పుకుంటాడట. తనకు అసలు నటనంటే ఉత్సాహంలే దని డబ్బుకోసమే తాను నటిస్తున్నా నని అందుకే తన సినిమాలు భారీగా ఫ్లాప్ అవుతున్నాయని అంటున్నాడు. సినిమాలు ఫ్లాప్ అయితే మటుకేం అతని డబ్బులు అతనికి వస్తున్నాయి కదా!

గద్ద

కోరికల్ని తృంచి వేసే మాటలు ఎలా మొద లుపెట్టాలో అర్థం కాక.

రామ్మూర్తి మౌనం వార్ని భయపె ట్టింది. వినరానిదేదో వినవల్సి వస్తుందన్న అనుమానంతో వారి గుండెలు పరుపులిడే రైలు పట్టాలే అయ్యాయి. కాలం కొంత సేపు బీద గుండెల చప్పుడు వింటూ గడిపింది.

ఆర్చుకుపోయిన రామ్మూర్తి గొంతే ముందు వెగిలింది. "రత్తయ్య చాలా చోట్ల అప్పులు వాడున్నాడు.....అందరికీ ఈ సొమ్ము అందితే యిస్తానని కూడా మాటిచ్చి వున్నాడు కూడా....అందబోయే సొమ్ము కోసమే వాళ్ళందరూ రాబందుల్లా కాచు కొని కూర్చొనున్నారు...నా ప్రయత్నం నే చేశాను....కానీ...."

"కొంత సొమ్మైనా ఇంటికి రాదా....." మధ్యలోనే కలగజేసుకొని కరకర మంది కన్న తల్లి ప్రేమ.

"ఎనిమిది వందలు రావచ్చు అంతకంటే ఎక్కువ వచ్చే మార్గం లేదు...ఎంతో ప్రయ త్నించాను" తలదించుకొని జవాబిచ్చాడు రామ్మూర్తి.

గాలిపోయిన బెలూన్‌లా వాళ్లు డీలా పడి పోయినా....కొంతసేపటి తరువాత సర్దుకొని బెలూన్‌లా తమ కోరికలు పేలిపోలేదు కదా అని తృప్తి పడ్డారు.

రాములమ్మ రాబోయే సొమ్ము ఈసారి ఎలా ఖర్చు పెట్టాలా? అని ఆలోచించలేదు. కానీ సీతాలు పంజాబీ డ్రస్ మాట మరచి వాయిల్ చీరతో తృప్తి పడే స్థితికి దిగితే, పెద్దోడు డ్రస్ తీసి కుట్టుకియ్యాలన్న నిర్ణ యాన్ని సెకెండ్ హాండ్ డ్రస్‌తో సర్దుకుపో దామనుకున్నాడు. ఆఖరికి చిన్నోడు కూడా ఓ మొట్టు దిగి ఫీజుకట్టి స్కూల్లో భర్తీ అయితే అదే పది వేలనుకున్నాడు ఎవర్నైనా పాత డ్రస్ అడిగి సంపాదించుకోవచ్చునన్న నమ్మకంతో.

కొంత సేపు రామ్మూర్తి తానా మాత్రం సొమ్ము మిగల్చడానికైనా ఎంత కష్టపడిందీ చెప్పి కదిలాడు.

రాములమ్మ ఆ సొమ్ము తన చేతిలో పడిన దాకా ఆశలు పెంచుకో కూడదనుకుంది.

*** *** *** ***

రామ్మూర్తి ధర్మాన ఎనిమిది వందల చిల్లర రాములమ్మ చేతిలో పడ్డాయి. తల్లీ, పిల్లల కళ్ళన్నీ జిగేల్‌న వెలిసాయి.

"ఇంకో పాతిక ఎక్కువే మిగిలుండేది.... మొన్న అర్థరాత్రి పోయి...ఓ సారా కొట్టు వాడ్ని బ్రతిమాలి సొమ్మొస్తే యిస్తానని చెప్పి పాతిక రూపాయిల సారా తాగేశాడు. ఆ కొట్టువాడు ఆఫీస్ దగ్గరకొచ్చి నానా రభసా చేసి పాతికా లాక్కున్నాడు" జరిగింది చెప్పాడు రామ్మూర్తి.

"ఈ తాగుబోతు సచ్చినోడింతే...." కసురుకుంది.

"నువ్వేం పెద్ద మనిషివ్వోయ్...నా కింత అన్యాయం చేసేశావు....జీతాల్నాడే నయం.... జీతం, బోనస్, లోనూ యిన్ని దొరికినా-సారా చుక్కకి నోచుకోకుండా చేసే సినావు" భోరున ఏడ్చాడు రత్తయ్య.

రామ్మూర్తి కరిగిపోయాడు "రాము లమ్మా పాతికపారెయ్ వీడికి...." అన్నాడు.

రామ్మూర్తి మాట కొట్టలేక పాతిక రూపాయిల మొత్తం సొమ్ములోంచీ తీసి రత్తయ్య చేతిలో పెట్టింది మిగిలిన సొమ్ము ఎలా ఖర్చు పెట్టాలా అన్న ఆలోచనలో పడుతూ.

రత్తయ్య ఆ సొమ్ముతో గడపదాటి పోతూంటే రత్తయ్య తల్లి కావమ్మ కేక వేసింది.

తల్లి కేక విని చిరాకుపడుతూ "ఏటే" అంటూ తల్లి దగ్గరకు నడిచాడు రత్తయ్య.

"ఏట్రా....ఆ కోపం....నీకేదో సొమ్ము వచ్చినాదటగా....ఎంతొచ్చినాదిరా...." మెల్లగా అడిగింది రత్తయ్య తల్లి.

"ఎంతొస్తే....ఏటి లాభమే. నా కర్సుకే లేక అల్లాడిపోతున్నా....నీ కోడలే అంతా లాక్కొంది యింతకీ సొమ్ముతో నీకేంపనే."

"అబ్బే...నాకెందుకురా...గుక్కెడు నీళ్ళు గొంతుకులో పొయ్యి చాలు..." అంది మంచం పట్టిన ముసలమ్మ.

భార్యను కేకేసి నీళ్ళు తెప్పించి తల్లి గొంతుకలో పోశాడు. ఒక్క గుటక వేసిన ఆ ముసల్ది రెండో గుటక వెయ్యలేదు.

ఆ ఎనిమిది వందలూ ఆ ఇంటి సభ్యుల కోరికల్ని కూడా పాడి కట్టి బాజా భజంత్రీలతో వల్లకాటికి సాగనంపడానికి పనికొచ్చేయి.